**తెలంగాణ ప్రభుత్వం**

## ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకుల వారి కార్యాలయము

# కోవిడ్ -19

## మీడియా బులిటిన్

తేది : 16.09.2020

15.09.2020 (రాత్రి 8.00 గం.) వరకు సమాచారం

### కోవిడ్-19 కేసుల స్థితి

| క్ర.సం | వివరాలు | సంఖ్య |
|---|---|---|
| 1 | ఈ రోజు పాజిటివ్ కేసుల సంఖ్య (క్యుములేటివ్ సంఖ్య) | **2,273 (1,62,844)** |
| 2 | ఈ రోజు కోలుకున్న కేసుల సంఖ్య (క్యుములేటివ్ సంఖ్య) | **2,260 (1,31,447)** |
| 3 | ఈ రోజు మృతుల సంఖ్య (క్యుములేటివ్ సంఖ్య) | **12 (996)** |
| 4 | కేసు మరణాల రేటు (భారత దేశం) | **0.61% (1.63%)** |
| 5 | కోలుకున్న వారి రేటు (భారత దేశం) | **80.71%(78.52%)** |
| 6 | మొత్తం ఆక్టివ్ కేసుల సంఖ్య | **30,401** |
| 7 | గృహ / సంస్థల ఐసోలేషన్‌లో గల వ్యక్తుల సంఖ్య | **23,569** |

### పరీక్షల స్థితి

| క్ర.సం | వివరాలు | సంఖ్య |
|---|---|---|
| 1 | ఈ రోజు పరీక్షించిన నమూనాల సంఖ్య (క్యుములేటివ్ సంఖ్య) ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన గీటురాయి ప్రకారం ప్రతి పది లక్షల జనాభాకి ప్రతిరోజు 140 పరీక్షలు చేయాలి దాని ప్రకారం తెలంగాణ లక్ష్యం ప్రతిదినం 5600 పరీక్షలు | **55,636 (22,76,222)** |
| 2 | 10 లక్షల జనాభాకు చేసిన నిర్ధారణ పరీక్షల సంఖ్య | **61,310** |
| 3 | నిరీక్షిస్తున్న రిపోర్టుల సంఖ్య | **883** |

## వయస్సు మరియు జెండర్ ఆధారంగా పాజిటివ్ కేసుల వివరాలు

| క్ర.సం | వయస్సు సమూహం | వయస్సు వారి పాజిటివ్ కేసులు (%) | | |
|---|---|---|---|---|
| | | మొత్తం | పురుషులు | స్త్రీలు |
| 1 | 10 సం॥ వయస్సు వరకు | 4.23 | 2.26 | 1.97 |
| 2 | 11-20 సంవత్సరాలు | 8.72 | 5.05 | 3.67 |
| 3 | 21-30 సంవత్సరాలు | 24.24 | 15.33 | 8.91 |
| 4 | 31-40 సంవత్సరాలు | 23.51 | 15.54 | 7.97 |
| 5 | 41-50 సంవత్సరాలు | 17.49 | 10.65 | 6.84 |
| 6 | 51-60 సంవత్సరాలు | 12.70 | 7.55 | 5.15 |
| 7 | 61-70 సంవత్సరాలు | 6.57 | 3.95 | 2.62 |
| 8 | 71-80 సంవత్సరాలు | 2.12 | 1.26 | 0.86 |
| 9 | 81 మరియు ఆపైన | 0.43 | 0.25 | 0.18 |
| | **మొత్తం** | **100** | **61.83** | **38.17** |

## మృతులలో ఇతర సహవ్యాధి పీడితుల వివరాలు

| | |
|---|---|
| కోవిడ్ -19 వల్ల కలిగిన మరణాల శాతం | 46.13 % |
| ఇతర సహవ్యాధుల వల్ల కలిగిన మరణాల శాతం | 53.87 % |

## ప్రభుత్వాసుపత్రులలో మౌళిక సదుపాయాలు / పడకల అందుబాటు వివరాలు

| క్ర.సం | పడకలు | అందుబాటులో కలవి | నిండినవి | ఖాళీలు |
|---|---|---|---|---|
| 1 | సాధారణ పడకలు | 12,284 | 324 | 11,960 |
| 2 | ఆక్సిజన్ పడకలు | 5,861 | 1,489 | 4,372 |
| 3 | ఐ.సి.యు పడకలు | 2,251 | 760 | 1,491 |
| | **మొత్తం** | 20,396 | 2,573 | 17,823 |

## కోవిడ్ -19 పరీక్షల కేంద్రాలు

| రకము | ప్రభుత్వ | ప్రైవేటు |
|---|---|---|
| RT-PCR/CBNAAT/TRUENAT | 17 | 38 |
| ర్యాపిడ్ ఆంటిజెన్ టెస్టింగ్ కేంద్రాలు | 1076 | - |

# జిల్లాల వారిగా పాజిటివ్ కేసుల వివరాలు

| క్ర.సం. | జిల్లా పేరు | పాజిటివ్ కేసులు |
|---|---|---|
| 1 | ఆదిలాబాదు | 19 |
| 2 | బద్రాద్రి కొత్తగుడెం | 56 |
| 3 | జి.హెచ్.ఎం.సి | 325 |
| 4 | జగిత్యాల | 50 |
| 5 | జనగామ | 33 |
| 6 | జయశంకర్ భూపాలపల్లి | 21 |
| 7 | జోగులాంబ గద్వాల | 21 |
| 8 | కామారెడ్డి | 68 |
| 9 | కరీంనగర్ | 122 |
| 10 | ఖమ్మం | 97 |
| 11 | కొమరంభీం ఆసిఫాబాద్ | 24 |
| 12 | మహబూబ్‌నగర్ | 42 |
| 13 | మహబూబాబాద్ | 57 |
| 14 | మంచిర్యాల | 38 |
| 15 | మెదక్ | 24 |
| 16 | మేడ్చల్ మల్కాజిగిరి | 164 |
| 17 | ములుగు | 22 |
| 18 | నాగర్ కర్నూల్ | 33 |
| 19 | నల్లగొండ | 175 |
| 20 | నారాయణపేట | 3 |
| 21 | నిర్మల్ | 36 |
| 22 | నిజామాబాద్ | 91 |
| 23 | పెద్దపల్లి | 47 |
| 24 | రాజన్న సిరిసిల్ల | 40 |
| 25 | రంగారెడ్డి | 185 |
| 26 | సంగారెడ్డి | 58 |
| 27 | సిద్దిపేట | 91 |
| 28 | సూర్యాపేట | 73 |
| 29 | వికారాబాద్ | 24 |
| 30 | వనపర్తి | 32 |
| 31 | వరంగల్ రూరల్ | 33 |
| 32 | వరంగల్ అర్బన్ | 114 |
| 33 | యాదాద్రి భువనగిరి | 55 |
| | మొత్తం | **2273** |

## జిల్లా వారిగా పాజిటివ్ కేసుల వివరాలు

| జిల్లా పేరు | 15-09 | 14-09 | 13-09 | 12-09 | 11-09 | 10-09 | 09-09 |
|---|---|---|---|---|---|---|---|
| ఆదిలాబాదు | 19 | 20 | 12 | 24 | 25 | 25 | 23 |
| బద్రాద్రి కొత్తగుడెం | 56 | 75 | 27 | 49 | 80 | 67 | 81 |
| జి.హెచ్.ఎం.సి | 325 | 277 | 264 | 341 | 331 | 338 | 327 |
| జగిత్యాల | 50 | 52 | 34 | 56 | 56 | 62 | 65 |
| జనగామ | 33 | 30 | 20 | 33 | 31 | 33 | 41 |
| జయశంకర్ భూపాలపల్లి | 21 | 28 | 8 | 25 | 27 | 22 | 24 |
| జోగులాంబ గద్వాల | 21 | 29 | 12 | 20 | 21 | 32 | 29 |
| కామారెడ్డి | 68 | 43 | 11 | 45 | 78 | 54 | 123 |
| కరీంనగర్ | 122 | 135 | 108 | 119 | 121 | 129 | 107 |
| ఖమ్మం | 97 | 103 | 37 | 105 | 98 | 98 | 109 |
| కొమరంభీం ఆసిఫాబాద్ | 24 | 24 | 16 | 24 | 26 | 15 | 30 |
| మహబూబ్‌నగర్ | 42 | 38 | 34 | 36 | 34 | 46 | 38 |
| మహబూబాబాద్ | 57 | 68 | 54 | 64 | 76 | 76 | 73 |
| మంచిర్యాల | 38 | 41 | 28 | 45 | 43 | 57 | 64 |
| మెదక్ | 24 | 38 | 13 | 28 | 24 | 42 | 42 |
| మేడ్చల్ మల్కాజిగిరి | 164 | 97 | 25 | 148 | 150 | 172 | 132 |
| ములుగు | 22 | 36 | 9 | 23 | 12 | 16 | 16 |
| నాగర్ కర్నూల్ | 33 | 42 | 32 | 31 | 34 | 50 | 62 |
| నల్లగొండ | 175 | 96 | 47 | 126 | 126 | 164 | 149 |
| నారాయణపేట | 3 | 13 | 1 | 11 | 22 | 14 | 16 |
| నిర్మల్ | 36 | 42 | 8 | 28 | 23 | 32 | 25 |
| నిజామాబాద్ | 91 | 84 | 67 | 84 | 89 | 89 | 90 |
| పెద్దపల్లి | 47 | 48 | 39 | 52 | 48 | 56 | 58 |
| రాజన్న సిరిసిల్ల | 40 | 45 | 24 | 54 | 53 | 41 | 47 |
| రంగారెడ్డి | 185 | 143 | 133 | 210 | 184 | 216 | 195 |
| సంగారెడ్డి | 58 | 24 | 107 | 76 | 62 | 97 | 96 |
| సిద్దిపేట | 91 | 106 | 75 | 66 | 89 | 87 | 103 |
| సూర్యాపేట | 73 | 62 | 34 | 76 | 82 | 78 | 83 |
| వికారాబాద్ | 24 | 24 | 6 | 24 | 23 | 11 | 22 |
| వనపర్తి | 32 | 23 | 19 | 25 | 42 | 38 | 42 |
| వరంగల్ రూరల్ | 33 | 11 | 20 | 24 | 28 | 18 | 41 |
| వరంగల్ అర్బన్ | 114 | 108 | 70 | 102 | 91 | 108 | 124 |
| యాదాద్రి భువనగిరి | 55 | 53 | 23 | 42 | 49 | 43 | 57 |

## ప్రజలకు విజ్ఞప్తి మరియు సమాచారం

రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ రోగుల చికిత్స కొరకు నిర్దేశించిన అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగింది. కొద్ది పాటి కోవిడ్ లక్షణాలు లేదా తీవ్రమైన లక్షణాలు కలిగి కోవిడ్ నిర్ధారణ జరిగిన వారు లేదా నిర్ధారణ కాని వారి చికిత్స కొరకు ప్రభుత్వం అనేక ఏర్పాట్లు చేయడమైనది. నిర్దేశించిన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సరిపడ పడకలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో వ్యాధి తీవ్రతను బట్టి అవసరమైనన్ని పడకలు అందుబాటులో ఉంచి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో సరిపడా పి.పి.ఇ కిట్లు మరియు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి.

**విజ్ఞప్తి :**

- ప్రజలు కోవిడ్ వ్యాధి గురించి భయాందోళనలు చెందవలసిన అవసరం లేదు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రిని సంప్రదించి తగు చికిత్స పొందడం వలన వ్యాధి తీవ్రత పెరగకుండ జాగ్రత్త వహించవచ్చు.
- 104 కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసి తగు సలహాలు, టెలి మెడిసిన్ మరియు వివిధ సమస్యలకు పరిష్కారం తెలుసుకోవచ్చు.
- ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబోరేటరీల వల్ల కలిగిన వివిధ సమస్యల పరిష్కారం కొరకు **9154170960** వాట్సప్ నెంబర్‌ను సంప్రదించగలరు.

## క్రింద తెలిపిన / పేర్కొనబడిన నియమాలు ఖచ్చితంగా పాటించాలి :

**త్వరగా వ్యాధి బారిన పడే అవకాశం ఉన్న వయస్సువారు :** 10 సం॥లలోపు పిల్లలు మరియు 60 సం॥లు పైబడిన వృద్ధులు తప్పని సరైతే గాని బయట తిరగకూడదు. వారు ఇంట్లోనే ఉండటం శ్రేయస్కరం / క్షేమం.

**అధికంగా వ్యాధికి గురవుతున్న వారు :** 20-50 సం॥ల మధ్య వయస్సు వారు అధికంగా కోవిడ్ వ్యాధి బారిన పడుతున్నారు. కావున వీలైనంత వరకు ఇంటి దగ్గరే ఉండటం శ్రేయస్కరం. వృత్తిరీత్యా, అత్యవసర పని మీద లేదా వివిధ అవసరాల నిమిత్తం తప్పనిసరి బయటకి వెళ్ళవలసి వస్తే ముఖానికి మాస్క్ ధరించడం మరియు భౌతిక దూరం పాటించడం చేయాలి.

**ముఖానికి మాస్క్ ధరించటం :** ఇంటి నుండి బయటకి వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరు ఫేస్‌మాస్క్ ధరించాలి. కోవిడ్ -19 నుండి కాపాడు కోవడానికి ఫేస్‌మాస్క్ అనేది మొదటి రక్షణ కవచం. ఫేస్‌మాస్క్ ధరించకపోవడం నేరం అందుకు జరిమానా కూడా విధించవచ్చు.

**భౌతిక దూరం :** తప్పనిసరై బయటకి వెళ్ళాల్సి వచ్చినప్పుడు వ్యక్తుల మధ్య దూరం ఖచ్చితంగా 6 ఫీట్లు ఉండే విధంగా జాగ్రత్త వహించాలి. వివిధ అవసరాల నిమిత్తం బయటకు వెళ్ళినప్పుడు ఖచ్చితంగా సురక్షితమైన భౌతిక దూరం పాటించాలి.

**పని ప్రదేశం :** పని ప్రదేశాలలో సబ్బుతో చేతులు కడుక్కోవడానికి కావల్సిన వసతులు, సానిటైజర్ సౌకర్యం మరియు ఉద్యోగుల మధ్య భౌతిక దూరం ఉండాలి.

**ప్రయాణాలు :** పౌరులు / ప్రజలు అనవసర ప్రయాణాలను తగ్గించుకోవాలి. ప్రయాణాలు అత్యవసరమైనప్పుడు తరచుగా చేతులు కడుక్కోవడం, సానిటైజర్ ఉపయోగించడం మరియు భౌతిక దూరం పాటించడం చేయాలి.

**వైద్య సంరక్షణ సేవలు :** కొన్ని సంధర్భాలలో ఫ్లూ / ఇన్‌ఫ్లూయెంజా లాంటి లక్షణాలు దగ్గు, గొంతునొప్పి, ముక్కు కారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఒళ్ళు నొప్పులు మరియు తలనొప్పి లాంటి లక్షణాలు ఉన్నప్పుడు ఎటువంటి ఆలస్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి.

**ఇతర అనారోగ్య సమస్యలు (Co-Morbid Conditions):**

రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధ సమస్యలు, తీవ్ర మూత్రపిండ వ్యాధులు, తీవ్ర శ్వాస సమస్యలు (C.O.P.D), క్యాన్సర్ లేదా ఇతర అనారోగ్యసమస్యలు ఉన్నవారు ఇంట్లోనే ఉండాలి. అత్యవసరమైన ఆరోగ్య చికిత్సలకు తప్ప ఇతర ప్రయాణాలకు దూరంగా ఉండటం వలన కోవిడ్ -19 నుండి రక్షించుకోవచ్చు.

**సంచాలకులు**
**ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ**
**తెలంగాణ ప్రభుత్వం**